రైతులంటే ఇంత నిర్లక్ష్యమా..!

బజార్‌హత్నూర్, జూలై 2 : బజార్‌హత్నూర్ మండలం కొలారి గ్రామ సమీపంలో 25 రోజుల క్రితం కురిసిన భారీ వర్షంతో కూడిన ఈదురుగాలులకు ఇనుప విద్యుత్ స్తంభం వంగిపోవడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. దీంతో కొలారి, సోనాలకు

ప్రమాదకరంగా వంగిన ఇనుప విద్యుత్ స్తంభం

చెందిన రైతుల మోటర్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వర్షాలు లేకపోవడంతో మోటర్లు నడవక రైతులు, పశువులు తాగునీటితో పాటు మందుల పిచికారీ నీటి లభ్యం లేక అవస్థలు పడుతున్నారు. సంబంధిత అధికారులు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని రైతులతో పాటు భీంరావ్ పాటిల్ కోరుతున్నారు.

మొక్కలు తొలగిస్తే చట్టపరమైన చర్యలు

ఇచ్చోడ, జూలై 2 : అటవీ ప్రాంతంలో ఫారెస్ట్ అధికారులు నాటిన మొక్కలు తొలగిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని ఆదిలాబాద్ ఆర్డీవో వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం కేశవ పట్నం గ్రామంలో గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొంత కాలంలో చెట్లను తొలగించి వ్యవసాయం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఒక్కో కుటుంబానికి ఎకరం భూమి ఇస్తామని, మిగతా భూమిని ఫారెస్ట్ అధికారులకు ఇచ్చేయాలని సూచించారు. భూ నిర్వాసితులు ఒప్పుకోకపోవడంతో జిల్లా యంత్రాంగానికి తెలియజేస్తామని ఆర్డీవో తెలిపారు. ఎవరైన చెట్లను తొలగిస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిరిచెల్మ ఫారెస్ట్ రేంజ్ అధికారి గణేశ్, సిరిచెల్మ ఉప అటవీ క్షేత్రాధికారి గీరయ్య, ఇచ్చోడ సీఐ భీమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

భూ నిర్వాసితులతో మాట్లాడుతున్న ఆర్డీవో వినోద్ కుమార్

పారిశుధ్య పనులు నిర్వహించాలి

మాట్లాడుతున్న ఆదిలాబాద్ డీఆర్డీవో సాయన్న

ఇంద్రవెల్లి, జూలై 2: వర్షాకాలం ముగిసే వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులు నిర్వహించి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని డీఆర్డీవో (మండల ప్రత్యేక అధికారి) సాయన్న అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పారిశుధ్యంపై గ్రామ పంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించి, తాగు నీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయాలన్నారు. నీటి నిలువ ఉండే గుంతల్లో అయిల్ బాల్స్ వేయాలన్నారు. వన మహోత్సవాల్లో భాగంగా పల్లె ప్రకృతి వనంలో వందశాతం మొక్కులు నాటాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి అన్ని రకాల కూరగాయలు సాగు చేయించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, ఎంపీవో జీవన్‌రెడ్డి, ఇంద్రవెల్లి జీపీ ఈవో సంజీవరావ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగరీత్యా విరమణ తప్పనిసరి

దస్తురాబాద్, జూలై 2 : ఉద్యోగరీత్యా ప్రతి ఉద్యోగికి విరమణ తప్పనిసరి అని ఖానాపూర్ ఏడీఏ కేశెట్టి శ్రీనివాస్ అన్నారు. దస్తురాబాద్ సెక్షన్‌లో లైన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న నాజీవుల్ హక్ ఉద్యోగ విరమణ పొందారు. మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. నాజీవుల్ హక్‌ను ఏడీఏ శ్రీనివాస్, సహచర ఉద్యోగులు, సిబ్బంది శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సబ్ ఇంజినీర్ నాగరాజు, లైన్‌మెన్లు, జూనియర్ లైన్‌మెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాలకు డబుల్ రోడ్డు నిర్మాణంతో ఎంతో సౌకర్యం

సోన్, జూలై 2: గ్రామాలకు డబుల్ రోడ్డు నిర్మాణంతో ఎంతో సౌకర్యవంతంగా మెరుగుకానుందని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. సోన్ మండలం మాదాపూర్ ఐబీ నుంచి గాంధీనగర్ గ్రామం వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ మానస-హరీశ్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి

మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

ముథోల్, జూలై 2: పార్లమెంట్ సభలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ హిందువులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ క్షమాపణ చెప్పాలని బీజేపీ మండలాధ్యక్షుడు కోరి పోతన్న డిమాండ్ చేశారు. మంగళవారం ముథోల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడినందుకు క్షమాపణ చెప్పాలని పేర్కొన్నారు. తక్షణమే రాహుల్‌గాంధీని పార్లమెంట్ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. అనుచిత వ్యాఖ్యల పట్ల నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు తాటివార్ రమేశ్, మాజీ ఉపసర్పంచ్ దశరథ్, పీఏసీఎస్ కోఆప్షన్ సభ్యుడు సుదర్శన్, సతీశ్ రెడ్డి, ఎంపీటీసీ భూమేశ్ పాల్గొన్నారు.

5 నుంచి సదరమ్ శిబిరాలు

నిర్మల్ చైన్‌గేట్, జూలై 2: నిర్మల్ జిల్లాలోని దివ్యాంగులకు ఈ నెల 5 నుంచి సదరమ్ శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విజయలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సంబంధించి అర్హత ఉన్న వారు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడి వద్ద ఓపీ పేషంట్ స్లిప్ ద్వారా దివ్యాంగుల కేటగిరి నిర్ధారించుకుని దాని ప్రకారం మీసేవలో కొత్తగా స్లాట్‌బుక్ చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ నెల 3 నుంచి రెనివల్స్ స్లాట్‌బుక్ చేసుకోవాలన్నారు. ఈ నెల 5 న ఆర్థోపెడిక్ దివ్యాంగులకు, 10న వినికిడి లోపం ఉన్న వారికి, 16న మానసిక దివ్యాంగులకు, 19న ఆర్థోపెడి కల్లీ దివ్యాంగులకు, 24న దృష్టి లోపం ఉన్నవారికి జిల్లా కేంద్రంలోని దవాఖానలో శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉద్యోగికి గాయం

కుంటాల, జూలై 2: కుంటాలలోని పీహెచ్‌సీలో మంగళవారం కాంటిన్‌జెంట్ వర్కర్ మిర్యాల రవీందర్ రోజులాగానే దవాఖానను శుభ్రం చేస్తుండగా ఆపరేషన్ థియేటర్‌లోని గోడపై భాగాన ఉన్న ఒక టైల్ అతనిపై పడడంతో గాయమైంది. వెంటనే అంబులెన్స్‌లో నిర్మల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్స అనంతరం డిశ్చార్జి చేశారు. ప్రస్తుతం రవీందర్ పరిస్థితి నిలకడగా ఉంది.

సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలి

ఇంద్రవెల్లి, జూలై 2 : గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఉట్నూర్ సీఐ మొగిలి అన్నారు. మంగళవారం మెండపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని దుర్వాగూడలో ఆదివాసీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. చట్టాలతో పాటు పలు రకాల అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ సునీల్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు

దివ్యాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

ఎదులాపురం, జూలై 2: కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు పెంచుతామన్న పింఛన్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి ప్రేమ్‌రాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆదిలాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో దివ్యాంగులకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెల 6వేల పింఛన్ అందజేయాలన్నారు. దివ్యాంగుల సమస్యలపై ఈ నెల 5న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ధర్నాకు పెద్దసంఖ్యలో దివ్యాంగులు, వృద్ధులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు నాందేవ్, కార్యదర్శి కనక కిషన్, బాద్యులు సురేశ్, తారా రవికుమార్, భట్లడే విఠల్ పాల్గొన్నారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి

● రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్

ఎదులాపురం, జూలై 2 : మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ సూచించారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆదిలాబాద్ రిమ్స్ మెడికల్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున రిమ్స్ సిబ్బంది, వైద్య విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ... రిమ్స్ ఆవరణలో సుమారుగా వేయ్యి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే ఈ రోజు 200 మొక్కలు నాటడం జరిగిందని పేర్కొన్నారు. నాటిన మొక్కకు ట్రీ గార్డుతో పాటు వారి పేర్లను సొంత ఖర్చులతో పెట్టుకోవాలని దీనిని పర్యవేక్షించడానికి డాక్టర్ సుమలతకు బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్లు డాక్టర్ అశోక్, ఇద్రీస్‌అక్బనీ, వైద్యులు వంజారి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సరోజ, విద్యవిలాస్, డాక్టర్లు చంద్రశేఖర్, తిప్ప స్వామి, శోభపవార్, సందీప్‌పవార్, శ్యామ్‌ప్రసాద్, సుమలత, రాథోడ్ అశ్విన్, వైద్యవిద్యార్థులు పాల్గొన్నారు.

ఎదులాపురం : మొక్క నాటి నీరు పోస్తున్న రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్

ముథోల్: మొక్కలు నాటుతున్న ఎంపీడీవో, అధికారులు

మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

ముథోల్, జూలై 2 : ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని ఎంపీడీవో రాములు నాయక్ అన్నారు. మంగళవారం ముథోల్‌లోని ఎల్లమ్మ ఆలయ ఆవరణలో అధికారులు, స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ అయేషా అప్రోజ్ ఖాన్, ఎంపీటీసీ భూమేశ్, ఎంపీవో అమీర్‌ఖాన్, ఏపీవో శిరీష, పంచాయతీ ఈవో అనూష, నాయకులు పాల్గొన్నారు.

అభ్యర్థులకు న్యాయం చేయని బీజేపీ ప్రభుత్వం

ఎదులాపురం, జూలై 2 : నీట్ అభ్యర్థులకు న్యాయం చేయకుండా నిమ్మకునీరెత్తినట్లు బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గణేశ్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్‌లోని జిల్లా కార్యాయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్‌లో జరిగిన అవకతవకలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని, ఎన్‌టీఏ సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ అభ్యర్థులకు న్యాయం చేసి నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 4వ తేదీన దేశవ్యాప్తంగా జాతీయ విద్యార్థి సంఘాల పిలుపులో భాగంగానే విద్యా సంస్థల బంద్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ బంద్‌కు విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు సహకరించాలన్నారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కోకన్వీనర్ కోట్నాక్ సుక్కు, ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు తబ్రేజ్‌ఖాన్, టీపీఏఎస్ జిల్లా నాయకులు ఉయిక విష్ణు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎర్రజి, హరీశ్ పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

తలమడుగు, జూలై 2: రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని జడ్పీటీసీ గోక గణేశ్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉండం గ్రామంలో జడ్పీ నిధులు రూ.2లక్షలతో నిర్మించిన లంద మైసమ్మ షెడ్డును ప్రారంభించారు. అనంతరం ఝరి గ్రామంలో రూ.5 లక్షల నిధుల నుంచి మంజూరైనా సవారీ బంగ్లా షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఇదే గ్రామానికి చెందిన సొసైటీ సీఈవో బొడ్ల భూమారెడ్డి ఉద్యోగ విరమణ పొందడంతో శాలువాతో సన్మానించారు. అనంతరం కుమ్ర ఆనంద్ సతీమణి బిడ్డకు జన్మనిచ్చి మరణించడంతో బిడ్డకు పాల కోసం రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. అలాగే సుంకరి నర్సయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడగా రూ.3 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట ఎంపీపీ కల్యాణ లక్ష్మి-రాజేశ్వర్, వైస్ ఎంపీపీ దివ్య-మాధవ్, ఎంపీటీసీ వెంకన్న, కాంగ్రెస్ నాయకులు ప్రకాశ్‌రావ్, రాము, రఘు, దేవన్న, పోతన్న, రాంచందర్ దేశ్‌ముఖ్, లక్ష్మన్న, మహేందర్, మోహన్ రెడ్డి, శ్రీను, రాజు, గ్రామస్తులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలైన విద్యార్థి మృతి

ఇంద్రవెల్లి, జూలై 2: రోడ్డు ప్రమాదంలో గాయాలైన విద్యార్థి కోట్నాక్ మహేందర్ హైదరాబాద్ గాంధీ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఎస్ఐ సునీల్ తెలిపిన వివరాల ప్రకారం....ఇంద్రవెల్లి మండలం గౌరాపూర్ గ్రామానికి చెందిన కోట్నాక్ ఆనంద్‌రావ్, గిరిజ బాయి దంపతుల చిన్న కొడుకు కోట్నాక్ మహేందర్(17) మండల కేంద్రంలోని క్రిసెంట్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. జూన్ 11వ తేదీన ఇంద్రవెల్లి నుంచి ద్విచక్రవాహనంపై గౌరాపూర్‌కు వెళ్తున్న సమయంలో గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు జారి పడిన ఘటనలో మహేందర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానకు తరలించి వైద్యం అందిస్తున్నారు. పరిస్థితులు విషమించి చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. తండ్రి ఆనంద్‌రావ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సునీల్ తెలిపారు.

అంగన్‌వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి

ఎదులాపురం, జూలై 2 : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అంగన్‌వాడీలకు రెండు లక్షలు, ఆయాలకు లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి అన్నారు. మంగళవారం ఆదిలాబాద్‌లోని సీఐటీయూ కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అంగన్‌వాడీలకు పింఛన్ తక్కువ ఇచ్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని స్పష్టం చేశారు. ఈ నెల 24 తర్వాత ఇంటికి పంపించే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత, జిల్లా అధ్యక్షురాలు వెంకటమ్మ, సునీత, రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేశ్, నాయకులు యాటల సోమన్న, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్ పాల్గొన్నారు.

ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

ఎదులాపురం, జూలై 2 : రాష్ట్ర వ్యాప్తంగా ఈసీ స్కీం ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని ప్రజారోగ్య, వైద్య ఉద్యోగుల సంఘం 3194 అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ, సంతోష్, నాయకులతో కలిసి మంగళవారం ఆదిలాబాద్‌లో కలెక్టర్ రాజర్షి షాకు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ రాష్ట్ర నాయకులు ఎన్ రవీందర్, సురేశ్, సుభాష్, సచిన్, ఈసీ ఏఎన్ఎం నీలా, సుధారాణి, శ్రీవాణి, సంగీత, ప్రియదర్శిని ఉన్నారు.

5లోగా దరఖాస్తులు సమర్పించాలి

ఎదులాపురం, జూలై 2 : ఆదిలాబాద్‌లోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో పని చేయుటకు అర్హులైన ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలలో పని చేస్తున్న సర్‌ప్లస్‌లో ఉన్న ఉపాధ్యాయులు సంబంధిత ప్రధానోపాధ్యాయుడు అనుమతితో ఈ నెల 5వ తేదీలోగా డీఈవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని డీఈవో ప్రణీత ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ నెలలో పదోన్నతులు, బదిలీలు ఉండడంతో అనెలలో ఇచ్చిన ప్రకటన రద్దు చేయడం జరిగిందని గుర్తుచేశారు. తిరిగి అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు విడుదల చేయాలి

నిర్మల్ అర్బన్, జూలై 2 : మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉపకారవేతనాలు వెంటనే విడుదల చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని మంగళవారం డిగ్రీ కళాశాల అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఇక్కడ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు నరేశ్‌గౌడ్, రాష్ట్ర ఈసీ మెంబర్స్ సాయిలు, వెంకట్‌రెడ్డి, అఖిలేశ్ కుమార్, శ్రీనివాస్, శ్రీధర్, తదితరులు ఉన్నారు.

గిరిజన లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడిగా మహేందర్

నేరడిగొండ, జూలై 2: గిరిజన లంబాడీల ఐక్య వేదిక ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడిగా జాదవ్ మహేందర్‌ను ఆరోసారి నియమించినట్లు (లైవ్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా జాదవ్ మహేందర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి కట్టబెట్టడంపై సంతోషం వ్యక్తం చేశారు. తన నియమకానికి కృషి చేసిన లైవ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జాదవ్ రాజ్‌కుమార్, స్టేట్ చీఫ్ కోఆర్డినేటర్ జాదవ్ రమేశ్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

బోథ్, జూలై 2: మద్యం మత్తులో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుచులాపూర్ గ్రామానికి చెందిన కొత్తపల్లి చిన్నయ్య(59) కొద్ది రోజులుగా మద్యానికి బానిస అయ్యాడు. మంగళవారం మద్యం మత్తులో పురుగుల మందు తాగగా కుటుంబ సభ్యులు గమనించి బోథ్ సీహెచ్‌సీకి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాము తెలిపారు.

100 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

ఎదులాపురం, జూలై 2 : ఆదిలాబాద్ పట్టణం నుంచి మహారాష్ట్రకు తరలిచేందుకు ఒక గోదాములో నిల్వ ఉంచిన 150 క్వింటాళ్ల రేషన్ బియాన్ని మంగళవారం టూ టౌన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డీఎస్సీ జీవన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...విశ్వసనీయ సమాచారం మేరకు పట్టణంలోని మహాలక్ష్మీవాడ వెళ్లే పాత రైల్వే ట్రాక్ సమీపంలో ఓ గోడౌన్‌లో నిల్వ ఉంచిన 100 క్వింటాళ్ల పైగా రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని జిల్లా పౌరసరఫరా శాఖ అప్పగించామని తెలిపారు. గోదాములో బియ్యాన్ని నిల్వ ఉంచిన ముజాహీద్‌రసూల్‌ను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. డీఎస్సీ వెంట టూ టౌన్ సీఐ అశోక్, సిబ్బంది రమేశ్, క్రాంతి, నరేశ్ ఉన్నారు.

గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు

నిర్మల్ అర్బన్, జూలై 2: గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. నిర్మల్‌లోని ఎన్టీఆర్ స్టేడియం ఎదురుగా ఉన్న పలు టేలాల్లో గుట్కా, గంజాయి విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో మంగళవారం రాత్రి పోలీసులు టేలాలను తొలగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి విక్రయాలను పూర్తిగా నిర్మూలించేందుకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

ప్రమాదవశాత్తు ఒకరి మృతి

సారంగాపూర్, జూలై 2: మండలంలోని కొట్లబీ) గ్రామానికి చెందిన కాసరం భీమన్న (50) ప్రమాదవశాత్తు మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..మంగళవారం కొట్ల(బీ) గ్రామస్తులు శ్రీ మహా అడెల్లి ఆలయం వద్ద పోచమ్మ పండుగ నిర్వహించారు. భీమన్న కూడా పండుగకు వెళ్లాడు. ఆలయం సమీపంలో ఉన్న రిజర్వు ఫారెస్టులో మోతుకు ఆకులు తెంపడానికి కంచె దాటే క్రమంలో కాలు జారి బండరాయిపైన పడ్డాడు. దీంతో తలకు బలమైన గాయాలై మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

అభివృద్ధి పనులకు కేంద్రమే నిధులు ఇవ్వాలి

గుండంపల్లిలో డబుల్ రోడ్డు నిర్మాణానిక శంకుస్థాపన చేస్తున్న నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

దిలావర్‌పూర్, జూలై 2: రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేయాలంటే కేంద్ర ప్రభుత్వమే నిధులు ఇవ్వాలని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుగలేదని అందువల్ల పనులు చేసే పరిస్థితి లేదని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం దిలావర్‌పూర్ మండలం న్యూలోలం గ్రామంలోని భీమన్న ఆలయం వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అక్కడి నుంచి గుండంపల్లి గ్రామంలో రెండు వరుసల బీటీ రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ స్వాతి, ఎంపీడీవో అరుణరాణి, ఎంపీవో అజీజ్‌ఖాన్, ఏపీవో దివ్యరెడ్డి, ఈజీఎస్ క్షేత్రస్థాయి సిబ్బంది రమణ, మహేశ్, వెంకటేశ్, జడ్పీటీసీ రమణరెడ్డి, ఎంపీటీసీలు గంగవ్వ, ముత్యం రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ కుటుంబానికి పరామర్శ



పరామర్శిస్తున్న బీజేపీ సంఘటన మంత్రి చంద్రశేఖర్, ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఉట్నూర్,జూలై 2 : ఉట్నూర్‌లో మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ కుటుంబాన్ని బీజేపీ సంఘటన మంత్రి చంద్రశేఖర్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్‌శంకర్ పరామర్శించారు. మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ నాయకులు శ్రీనివాస్, భూమయ్య, బ్రహ్మానందం ఉన్నారు.

మాజీమంత్రి రామారావ్ జయంతి

ఇచ్చోడ, జూలై 2: మండల కేంద్రంలో మాజీమంత్రి గొడం రామారావ్ జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న రామారావ్ విగ్రహానికి నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి రెండో కుమారుడు గొడం చందన్ దంపతులు విగ్రహానికి పూజలు చేశారు. కార్యక్రమంలో తాంసి జడ్పీటీసీ తాటిపల్లి రాజు, ఇచ్చోడ ఎంపీపీ నిమ్మల ప్రీతమ్ రెడ్డి, సహకార సంఘం బోథ్ చైర్మన్ కదం ప్రశాంత్, పాల్గొన్నారు.

బోథ్, జూలై 2 : సోనాల పరిధిలోని పార్డి(బీ) రాయిసెంటర్‌లో మాజీమంత్రి గొడం రామారావ్ జయంతి నిర్వహించారు. ఆదివాసులు జెండా వద్ద పూజలు చేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మెస్రం భూమన్న, లక్ష్మణ్, ఆత్రం గంగాధర్, బండు, భీంరావ్, నైతం దేవ్‌రావ్, రామ్, జైతు పటేల్, దత్తు పాల్గొన్నారు.

రామారావ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ఘన సన్మానం

ఎంపీటీసీని సన్మానిస్తున్న ఎంపీపీ

ముథోల్, జూలై 2 : ముథోల్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీటీసీలను ఎంపీపీ అయేషా అప్రోజ్ ఖాన్ శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవిలో ఉన్నన్ని రోజులు ప్రజలకు సేవలు చేయడంతో పాటు గ్రామాభివృద్ధిలో పాలుపంచుకున్నట్లు తెలిపారు. ఎల్లవేళలా ప్రజా సేవలో ఉంటూ గ్రామాభివృద్ధికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, ఎంపీడీవో రాములు నాయక్ పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారానికి కృషి

బోర్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ తుల శ్రీనివాస్

బోథ్, జూలై 2 : గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూస్తున్నామని ఎంపీపీ తుల శ్రీనివాస్ అ